ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -165 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 6 ఏప్రిల్ 2025

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన దిసనాయక



2లో

## పీ4తో పేదరికాన్ని తరిమేద్దాం

ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు





2లో

- పేదరికం పోవాలి.. తలసరి ఆదాయం పెరగాలి
- కొత్త ఆలోచనలతో అభివృద్ధి దిశగా అడుగులు
- అమరావతితోపాటు పోలవరం నిర్మాణం పూర్తి చేస్తాం
- త్వరలోనే తల్లికి వందనం అందిస్తాం..
- జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పని చేస్తోంది
- 2047 నాటికి భారతదేశం అగ్రగామిగా ఎదుగుతుంది

మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధానంలో మార్పు రావాలని సిఎం కోరారు.

## జమిలి ఎన్నికలు నిర్వహిస్తే జీడీపీ పెరుగుతుంది

: నిర్మలా సీతారామన్

వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి అమలు చేసే ఆలోచన లేదని స్పష్టీకరణ

జమిలి నిర్వహిస్తే లక్షల కోట్ల రూపాయలు ఆదా అవుతాయన్న కేంద్ర మంత్రి

జమిలిపై కొన్ని పార్టీలు అసత్య ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం



న్యూఢిల్లీ, ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి: పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే దేశ జీడీపీలో 1.5 శాతం వృద్ధి కనిపిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి ఎన్నికలు ఉంటాయన్న ప్రచారంపై ఆమె స్పందించారు. చెన్నైలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి ఎన్నికలు నిర్వహించే ఆలోచన లేదని స్పష్టం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఈ మొత్తం ఆదా అవుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు. మిగతాది 2లో...

## ఆయుధాలు వీడండి

: మావోయిస్టులకు అమిత్ షా పిలుపు

బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్న అమిత్ షా

2026 మార్చి నాటికి నక్సల్స్ సమస్య అంతమవుతుందన్న అమిత్ షా

ఆయుధాలు పట్టుకొని గిరిజనుల అభివృద్ధిని ఆపలేరన్న కేంద్ర మంత్రి



2లో

## వైసిపి ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుకు రంగం సిద్ధం.?



2లో

## మాజీమంత్రి విడుదల రజనికి జైలు శిక్షా..?



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 05:** విజిలెన్స్ తనిఖీల పేరుతో స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి సొమ్ము వసూలు చేసిన కేసులో మాజీ మంత్రి విడదల రజిని, తదితరుల పై పదేళ్ల వరకు జైలుశిక్షకు వీలున్న ఐపీసీ సెక్షన్ 386ని చేర్చినట్లు ఏజీ దమ్మాల పాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు. పల్నాడు జిల్లా యడ్లపాడు లోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి 2.20 కోట్లు వసూలు చేసిన కేసులో ముందస్తు బెయిలు కోసం రజిని, ఆమె మరిది గోపి పిటిషన్లు వేశారు. కేసు నమోదు వెనుక రాజకీయ కారణాలున్నాయిని పిటిషనర్ల న్యాయవాదులు వాదించారు. విజిలెన్స్ విచారణకు పిటిషనర్లు సహకరించారని బెయిలు మంజూరు చేస్తే దర్యాప్తునకు అవరోధం కలగదని చెప్పారు. ఏజీ వాదనల కోసం విచారణ ఈనెల 8కి వాయిదా పడింది. 2020 సెప్టెంబర్? 4న పల్నాడు జిల్లా యడ్ల పాడు మండలం విశ్వనా థుని కండ్రిక గ్రామంలోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌ను అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని పీఏ దొడ్డ రామకృష్ణ సందర్శించారు.

మిగతాది 3లో...

## దుష్ప్రచారంపై విచారించండి

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై రేవంత్ రెడ్డి సమీక్ష

ఏఐ వీడియోలు సృష్టించడాన్ని తీవ్రంగా పరిగణించిన రేవంత్

విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశనం

ఎన్నో ప్రాజెక్టులు నిర్మించినా పర్యావరణ వివాదం రాలేదన్న అధికారులు



**హైదరాబాద్,** ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి: హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇక్కడి 400 ఎకరాల భూముల్లో చెట్లను నరికివేయడంతో వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వీడియోలు సృష్టించడాన్ని ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

మిగతాది 2లో...

## పిఠాపురంలో పల్లె పండుగ

పిఠాపురంలో నూతన రోడ్లను ప్రారంభించిన జనసేన ఎమ్మెల్సీ నాగబాబు



2లో

## చేతగాని పాలనతో తెలంగాణ అగాథం

ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగానిలిపాం

రజతోత్సవ సభపై నేతలో చర్చలో కెసిఆర్



2లో

## 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం

కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్ల ఏర్పాటు

మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ప్రారంభించిన మంత్రి



2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పీ4తో పేదరికాన్ని తరిమేద్దాం

అమరావతి, ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి:
దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు.ముప్పాళ్లలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయుకుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడించారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటు-ంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచించారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటు-న్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉందని, గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయిందని మండిపడ్డారు. సంపద సృష్టించాలని.. ఆదాయం పెంచాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలని, అమరావతి నిర్మాణం పోలవరం కట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు. జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటు-ంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చుకున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికార్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు 2 కిలోవాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కోసం రూ.15 కోట్లు-ఇస్తాం. రైతు సంఘాల ద్వారా పంటలు పండించే బాధ్యత తీసుకుంటాం. ఏటూరు-మొగులూరు కాజ్‌వే నిర్మాణానికి రూ.2కోట్లు- మంజూరు చేస్తాం. సుబాబుల్ రైతులకు న్యాయం చేస్తాం. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన వారందర్నీ గౌరవించి ముందుకు తీసుకొస్తాం. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నాం. రైల్వే జోన్‌ను సాధించాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా పాలన సాగిస్తున్నాం. పీ-4 ద్వారా మరిన్ని కార్యక్రమాలు సాధిస్తాం అని చంద్రబాబు తెలిపారు.

# చేతగాని పాలనతో తెలంగాణ అగాథం

గజ్వేల్,ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి:
తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాథంలోకి నెట్టిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పఃతాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు- సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు-గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని.. కరెంటు- తక్కువైతే ఇతర రాష్ట్రాల గిడ్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టు-దలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు- కష్టాల నుంచి గ-÷-టటె-క్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటు-లోకి తెచుకున్నామని గుర్తు చేశారు. ఇదంతా తెలంగాణ ప్రజలపట్ల ఉద్యమ పార్టీకి ఉన్న ప్రేమాభిమానంతోనే సాధ్యమన్నారు. 7మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని 20వేల మెగావాట్లకు పెంచుకున్నామని, దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అందుబాటు-లోకి 2400 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విద్యుత్‌ను ఎందుకు అందించలేకపోతుందో అర్థంకావడం లేదన్నారు. ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు.

# దుష్ప్రచారంపై విచారించండి

(మొదటి పేజి తరువాయి)
కంచ గచ్చిబౌలి భూముల్లో 25 ఏళ్లలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారని, ఎన్నడూ వన్యప్రాణులు, పర్యావరణానికి సంబంధించిన వివాదాలు రాలేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఏఐ ఫేక్ వీడియోలతో గందరగోళం సృష్టించారని అధికారులు పేర్కొన్నారు.
ఈ నేపథ్యంలో ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని అన్నారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను సమకూర్చుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, టీజీఐఐసీ ఎండీ, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

**బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళి**
మాజీ ఉప ప్రధాన మంత్రి డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని సిఎం రేవంత్ తదితరులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. బషీర్ బాగ్ లోని ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీలు వి .హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్



# పిఠాపురంలో పల్లెపండుగ



**పిఠాపురం** ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి: : పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు పర్యటనలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ బల ప్రదర్శనతో వాతావరణం వేడెక్కింది. ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనను టీడీపీ కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకుంటున్నారు. కుమారపురంలో సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాగబాబు వెళ్లగా.. టీడీపీ కార్యకర్తలు జైవర్మ, జై టీడీపీ అంటూ నినాదాలు చేశారు. దానికి ప్రతిగా జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ జనసేన కార్యకర్తలు ప్రతి నినాదాలు చేశారు. అంతేకాకుండా ఒకరునొకరు నెట్టుకున్న పరిస్థితి. అయితే నాగబాబు చేస్తున్న ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ రగడ చెలరేగినట్లు తెలుస్తోంది. గడిచిన రెండు రోజులుగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన, టీడీపీ పార్టీలు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీగా నాగబాబు పదవీ బాధ్యతలు చేపట్టాక శుక్రవారం తొలిసారి పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ హోదాలో పర్యటించారు. అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో కార్యక్రమానికి హాజరైన టీడీపీ కార్యకర్తలు జై వర్మ అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలందరూ జై పవన్ అంటూ నినాదాలు చేశారు. ఇరుపార్టీలు తమ నేత గురించి పొగుడుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. అయితే రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు పిఠాపురంలో సీసీ రోడ్ల శంకుస్థాపనకు భారీ బందోబస్తుతో నాగాబాబు రాగా.. అదే సమయంలో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఇరువురు కూడా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేయగా.. జై పవన్ అంటూ జనసేన కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో జనసేన కార్యకర్తలు కొందరు టీడీపీ శ్రేణుల దగ్గరగా వచ్చి నినాదాలు చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఎమ్మెల్సీగా నాగబాబు పిఠాపురంలో వచ్చిన సందర్భంలో టీడీపీ ఇన్‌చార్జ్ వర్మను ఆహ్వానించలేదని టీడీపీ శ్రేణులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన జనసేన ప్లీనరీ సమావేశంలో నాగబాబు చేసిన వ్యాఖ్యలు కొంత కలకలం సృష్టించాయి. పిఠాపురంలో పవన్ గెలుపుకు తానే కారణమని ఎవరైనా అనుకుంటే వారి ఖర్మ అంటూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెను దుమారాన్ని రేపాయి. మరీ దీనిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

# 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం

## మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ప్రారంభించిన మంత్రి

విజయవాడ, ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి: ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయడమే లక్ష్యంగా మెప్మా ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం ఉన్న పదివేల జీవనోపాధి యూనిట్లతో పాటు కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్లను ఏర్పాటు చేసేందుకు మెప్మా ప్రణాళిక రూపొందించింది. తొమ్మిది రకాల జీవనోపాధి యూనిట్లను రూపొందించింది. విజయవాడలో మెప్మా వన్ డే వర్క్ షాప్ నిర్వహించారు. మహిళాకాశం పేరిట మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. మహిళా వ్యాపారుల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక లక్ష్యంతో వర్క్ షాప్ నిర్వహించారు. వన్ డే వర్క్ షాప్ కి మెప్మా డైరెక్టర్ తేజ భరత్, మంత్రి నారాయణ హాజరయ్యారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ఇన్ని సంవత్సరాల తరువాత కూడా డ్వాక్రా సంఘాలు, మెప్మా డేటాను పర్ఫెక్ట్ గా ఉంచుకున్నారు.. ప్రభుత్వం నుంచి ఏం ఇవ్వాలన్నా డేటా పర్ఫెక్ట్ గా ఉండాలి.. ఈ రోజు ఐదు వెబ్‌సైట్ లు ప్రారంభించాం.. 2047 నాటికి ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త వుండాలని సీఎం చంద్రబాబు లక్ష్యం.. గతంలో ఇసుక కాంట్రాక్టులు డ్వాక్రా గ్రూపులకు ఇచ్చారు.. కొన్ని అనివార్య కారణాలవల్ల అది అమలు జరుగలేదు.. 80 వేల సంఘాలకు 8 కోట్లు ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నాం.. 26 జిల్లాలలో మీటింగ్‌లు పెట్టాలని అనుకుంటున్నాం.. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మెప్మా అధికారులు ఏపీ సచివాలయంలో ఘనంగా సన్మానించారు.

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

## మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన డిసనాయక



న్యూఢిల్లీ, ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి:శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

# జమిలి ఎన్నికలు నిర్వహిస్తే జీడీపీ పెరుగుతుంది

(మొదటి పేజి తరువాయి)
పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు రూ. 4.5 లక్షల కోట్లు అందుతాయని అన్నారు. జమిలి ఎన్నికల వల్ల కలిగే ప్రయోజనానికి ఇది ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. కొన్ని పార్టీలు ఈ అంశంపై అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు.
2034 తర్వాతే జమిలి ఎన్నికలు ఉంటాయని, ప్రస్తుతం వాటికి పునాది మాత్రమే పడిందని నిర్మలా సీతారామన్ అన్నారు. జమిలి ఎన్నికలపై ఎన్నోసార్లు చర్చలు జరిగాయని గుర్తు చేశారు. నరేంద్ర మోదీ మాత్రమే ఈ అంశాన్ని తెరపైకి తీసుకురాలేదని, 1960 నుంచి ఈ అంశంపై చర్చ జరుగుతోందని స్పష్టం చేశారు. జమిలిని గుడ్డిగా వ్యతిరేకించేవారు, దాని ప్రయోజనాలు తెలుసుకొని మద్దతిస్తే దేశానికి మేలు జరుగుతుందని నిర్మలా అన్నారు. గతంలో దివంగత కరుణానిధి జమిలి ఎన్నికలకు మద్దతు ఇచ్చారని, ఆయన కుమారుడు స్టాలిన్ మాత్రం వ్యతిరేకిస్తున్నారని ఆమె విమర్శించారు.

# ఆయుధాలు వీడండి : మావోయిస్టులకు అమిత్ షా పిలుపు

రాయ్‌పూర్,ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి:2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్‌లో మావోయిజం అంతమయ్యే దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో 'లాల్ ఆతంక్' పట్టు- నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టు-బడి ఉందని ఆయన చెప్పారు.గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్రత దళాలను ఎదుర్కొంటారని హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటు-న్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెందట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు అమిత్ షా దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో ప్రార్థనలు చేశారు.

# వైసిపి ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుకు రంగం సిద్ధం.?



అమరావతిఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి:
వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, అరెస్టుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఢిల్లీలో ఉన్న ఆయనను అరెస్టు చేసేందుకు ఏపీ సీఐడీ పోలీసులు ఢిల్లీ వెళ్లారు. ఏపీ మద్యం కేసుకు సంబంధించి ఏక్షణమైనా ఆయన్ను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.వైసీపీ హయాంలో మద్యం వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై గతేడాది సెప్టెంబర్ లో సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఇటీవల మిథున్ రెడ్డి, ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో పిటిషన్ వేశారు. అయితే, మిథున్ రెడ్డి పిటిషన్ ను కొట్టివేస్తూ కోర్టు తీర్పునిచ్చింది. విచారణ సమయంలో మద్యం విదానంపై దర్యాప్తు తొలి దశలోనే ఉందని ఏపీ సీఐడీ హైకోర్టుకు తెలిపింది. మిథున్ రెడ్డిని నిందితుడిగా పేర్కొనలేదని తెలిపింది. దీంతో ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది.అయితే, తాజాగా.. ఏపీ సీఐడీ బృందాలు ఢిల్లీ వెళ్లాయి. ఎంపీ మిథున్ రెడ్డి,అరెస్టుకు ఢిల్లీలో రంగంలో చేసినట్లు తెలు స్తోంది. ఆయన్ను అరెస్టు చేసి ఏపీకి తీసుకొచ్చే పనిలో సీఐడీ బృందం నిమగ్నమైనట్లు సమాచారం.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రామో విగ్రహావాన్ ధర్మః

**మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం.**

## నేడు శ్రీరామనవమి



అమరావతి,ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి:: రామో విగ్రహావాన్ ధర్మః అన్నారు. అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం. వాల్మీకి మహర్షి రామాయణం కావ్యాన్ని అందించి ప్రపంచానికి మార్గం చూపిన మహానుభావుడు. రాముడు ఎంతగొప్పవాడో... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కూడా అంతే గొప్పవడాని చెప్పాలి. భూమ్మీద రాముడు మానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిన మహానుభావుడు. అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయంగా మారిందని చెప్పుకుంటుంటాం. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన మహావిష్ణువు ఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చంద్రప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామావతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. లోకంలో పర్వతాలు,



నదులు,సముద్రాలు ఉన్నంత కాలం రామాయణం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆదికవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమాసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷-థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహార్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్థించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహార్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిధిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చంద్రప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు. నిత్యం వారు మనకు ఆరాధ్యులు అయ్యారు.

# పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతి.. మాజీ ఎంపీపై కేసు నమోదు

**పాస్టర్ ప్రవీణ్ పగడాల గత నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి**

**ఆయన మృతిపై అనుమానం వ్యక్తం చేసిన క్రిస్టియన్ సంఘాలు**

**ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని పోలీసులకు సీఎం చంద్రబాబు ఆదేశం**

**అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**ఈ క్రమంలో పాస్టర్ మృతిపై మాజీ ఎంపీ హర్ష కుమార్ సంచలన ఆరోపణలు**

అమరావతి,ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి: పాస్టర్ ప్రవీణ్ పగడాల గత నెలలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే, క్రిస్టియన్ సంఘాలు ఆయన మృతిపై అనుమానం వ్యక్తం చేశాయి. ఎవరో ప్రవీణ్‌ను చంపేసి ఉంటారని, నిందితులను పోలీసులు పట్టుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ వ్యవహారంపై



స్పందించిన సీఎం చంద్రబాబు సమగ్ర విచారణ జరిపి, నిజనిజాలు తేల్చాలని పోలీసులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ క్రమంలో మాజీ ఎంపీ హర్ష కుమార్... పాస్టర్ ప్రవీణ్ మృతిపై సంచలన ఆరోపణలు చేశారు. ఆయనను ఎక్కడో చంపేసి, రోడ్డు పక్కన విసిరేయడం ద్వారా రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందన్నారు. పోలీసులు ఈ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని, దీనికి సంబంధించి తన వద్ద ఆధారాలు ఉన్నాయని తెలిపారు.

మాజీ ఎంపీ వ్యాఖ్యలపై స్పందించిన పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై చేసిన ఆరోపణలకు తగిన ఆధారాలతో విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, హర్ష కుమార్ పోలీసుల విచారణకు హాజరుకాలేదు. పైగా మరోసారి అవే వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు.

దాంతో పోలీసులు ఇవాళ ఆయనపై కేసు నమోదు చేశారు. పాస్టర్ మృతి కేసులో తప్పుడు ఆరోపణలు చేశారంటూ మాజీ ఎంపీపై బీఎన్ఎస్ సెక్షన్ 196, 197 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసులపై హర్ష కుమార్ స్పందిస్తూ, మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై పలు ప్రశ్నలు సంధించారు.

# చదువు మాత్రమే జీవితాలను మార్చుతుంది

**: సీఎం చంద్రబాబు**

**ఎన్టీఆర్ జిల్లాలో చంద్రబాబు పర్యటన**

**ముప్పాళ్ల గ్రామంలో బాలికల హాస్టల్ సందర్శన**

**విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నానన్న చంద్రబాబు**







నందిగామ ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముప్పాళ్ల గ్రామంలోని బాలికల హాస్టల్ ను కూడా సందర్శించారు. తన పర్యటన గురించి చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు.

"ముప్పాళ్ల గ్రామంలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, అక్కడి పాఠశాలను సందర్శించాను. విద్యాభ్యాసానికి అనుకూలమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని అక్కడ కల్పించిన అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నాను. హాస్టల్ విద్యార్థినులతో మాట్లాడి వారి ఆలోచనలు, అవసరాలు తెలుసుకున్నాను. విద్యార్థినులతో సంభాషణ ఎంతో ఉత్సాహంగా సాగింది. భవిష్యత్తు పట్ల వారి ఆలోచన చూసి నాకు ఎంతో ముచ్చటేసింది. హాస్టల్ కిచెన్, డైనింగ్ హాల్ ను పరిశీలించాను. సరుకుల నాణ్యతను పరిశీలించాను. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా.... ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నాను. వారు చెప్పిన సమాధానాలు సంతృప్తిని కలిగించాయి. బాగా చదువుకోవాలని, చదువు మాత్రమే జీవితాలను మార్చుతుందని వారికి చెప్పాను. వారికి నా ఆశీస్సులు అందించాను" అని చంద్రబాబు వివరించారు.



# బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్న ప్రకటించిన అన్నామలై

**తమిళనాడులో చాలామంది సమర్థులున్నారని వ్యాఖ్య**



చెన్నై,ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి: తమిళనాడు బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటునట్టు అన్నామలై ప్రకటన చేశారు. మరోసారి తాను అధ్యక్ష పదవి రేసులో ఉండబోనని ప్రకటించారు. అందరితో చర్చించి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారని అన్నారు. తమిళనాడు బీజేపీలో చాలామంది సమర్ధులపై నేతలు ఉన్నారని అన్నారు. గత కొంతకాలంగా అన్నామలైని బీజేపీ అధ్యక్ష పదవి నుంచి హైకమాండ్ తొలగిస్తుందని ప్రచారం జరుగుతోంది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ పిద్ధమవుతోంది. అన్నాడీఎంకేతో పొత్తు కోసమేయ అన్నామలైని పార్టీ అధ్యక్ష పదవి నుంచి మారుస్తునట్టు ప్రచారం జరుగుతోంది. రెండు పార్టీల మధ్య పొత్తుకు అన్నామలై ఆటంకంగా మారారన్న వార్తలు వచ్చాయి. దీంతో తాను అధ్యక్ష పదవి నుంచి తప్పుకునేందుకు రెడీగా ఉన్నట్టు అన్నామలై పార్టీ హైకమాండ్‌కు సమాచారం ఇచ్చారు. ఢిల్లీలో అమిత్‌షాతో అన్నాడీఎంకే నేత పళనిస్వామి భేటీ తరువాత తమిళనాడులో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. బీజేపీకి అన్నాడీఎంకే దగ్గరవుతున్న సంకేతాలు స్పష్టంగా వచ్చాయి. అయితే పళనిస్వామి, అన్నామలై ఇద్దరు కూడా గౌండర్ సామాజిక వర్గానికి చెందిన వాళ్లే దీంతో సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని అన్నామలై స్థానంలో కొత్త నేతను నియమించాలన్న ఆలోచన బీజేపీ హైకమాండ్‌కు వచ్చింది. ఇద్దరు కూడా కొంగు నాడు ప్రాంతంలో పట్టున్న నేతలే.. కాకపోతే పళనిస్వామి ఎన్డీఏ కూటమి సీఎం అభ్యర్థిగా త్వరలో ప్రకటించే అవకాశాలున్నాయి. అన్నామలై తీరుతోనే 2023లో ఎన్డీఏ కూటమికి అన్నాడీఎంకే దూరమయ్యింది. దివంగత మాజీ సీఎం జయలలితపై అన్నామలై అనుచిత వ్యాఖ్యలు చేశారని అప్పట్లో భారీ ఆందోళన చేపట్టారు అన్నాడీఎంకే కార్యకర్తలు. అందుకే తమిళనాడు బీజేపీ అధ్యక్ష పదవి నుంచి అన్నామలైని తొలగిస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి.

## మాజీమంత్రి విడుదల రజనికి జైలు శిక్షా..?

**(మొదటి పేజి తరువాయి)**

స్టోన్‌క్రషర్‌పై దాడులు చేయకుండా, మూయించ కుండా ఉండాలంటే ఎమ్మెల్యేని కలవాలని హుకుం జారీ చేశారు. దీంతో దాని యజమానులు నల్లపనేని చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావు రజిని కార్యాలయానికి వెళ్లి కలిశారు.తన నియోజకవర్గ పరిధిలో వ్యాపారం నడవాలంటే అడిగినంత డబ్బులి వ్వాల్సిందేనని, మిగతా విషయాలు తన పీఏ రామకృష్ణతో మాట్లాడాలని రజిని వారితో చెప్పారు. వారిద్దరూ రామకృష్ణను కలవగా ఆయన రూ.5 కోట్లు డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఆరు రోజులకే సెప్టెంబర్ 10న అప్పటి గుంటూరు రీజనల్ విజి లెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి - ఆర్‌వీ ఈవోగా ఉన్న ఐపీఎస్ అధికారి పల్లె జాషువా భారీ బృందంతో శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌లో తనిఖీలకు వెళ్లి హడావుడి చేశారు.ఆ స్టోన్ క్రషర్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే జాషువా విచారణకు వెళ్లారు. అప్పటి విజిలెన్స్ డీజీ అనుమతి కూడా తీసుకోలేదు. విజిలెన్స్ ప్రధాన కార్యాలయానికి ఈ దాడుల సమాచారమే ఇవ్వలేదు. విచారణలో వెల్లడైన అంశాలతో నివేదిక సిద్ధం చేశారు. ప్రభుత్వ ఖజానాకు ఎంత నష్టం వాటిల్లిందనేది అందులో లేదు. ఈ నివేదిక డీజీకి సమర్పించలేదు. అప్పట్లో ఈ సోదాల్లో పాల్గొన్న మిగతా అధికా రులను ఏసీబీ విచారించగా జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని ఆ తర్వాత విచారణ ఏమైందో కూడా తెలియదని వాంగ్మూలాలి చ్చారు.

# బిఎస్ఎన్ఎల్ టవర్లు మంజూరు చేయించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 05:**
గ్రామీణ ప్రాంతాలకు సెల్ టవర్ సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు 4 జి నెట్ వర్క్ బి ఎస్ ఎన్ ఎల్ కొత్త 6 టవర్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మంజూరు చేయించారు. శనివారం నందికొట్కూరులోని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టెలికామ్ సంస్థ బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, మాజీ జడ్ పి టీ సి నాగేశ్వరావులు మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక కృషితో 6 బి ఎస్ ఎన్ ఎల్ టవర్లు మంజూరు అయ్యాయని తెలిపారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సహకారంతో ఆత్మకూరు డివిజన్ పరిధిలో 6 బిఎస్ఎన్ఎల్ 4 జి టవర్లు మంజూరు అయినట్లు వివరించారు. నందికొట్కూరు, ఆత్మకూరు నియోజకవర్గాలలో ఎన్నికల సమయంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలు సరైన నెట్వర్క్ టవర్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారని, నేను ఎంపీ గా గెలిచిన వెంటనే మీ సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇవ్వడం, వాటిని మంజూరు కూడా చేయించడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి మా గ్రామాల ప్రజల తరుపున ధన్యవాదములు తెలియజేస్తున్నామని కురువ రమేష్, నాగేశ్వరావులు చెప్పారు. బి ఎస్ ఎన్ ఎల్ 4 జి నెట్ వర్క్ 6 టవర్లు గ్రామీణ ప్రాంతాలకు మంజూరు కావడం ఆనందం గా ఉందన్నారు.
మిడుతూరు మండలంలోని దేవనూరు గ్రామంలో 1 , రోళ్ళపాడు గ్రామంలో 1, జలకనూరు గ్రామంలో 1, కొత్తపల్లి మండలంలోని ఎర్రమఠం గ్రామంలో 1, అదేవిధంగా ఆత్మకూరు పట్టణంలో 2 టవర్లు మంజూరు అయ్యాయని వారు వివరించారు. ఈ టవర్ల నిర్మాణం 6, 7 నెలలలో పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని అనుమతులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేయించారన్నారు.

# టీడీపీ కి సేవలందిస్తున్న కార్యకర్తలందరికి నా పాదాభివందనం

-63,250 మంది క్రియాశీలక సభ్యులతో నంద్యాల తెలుగుదేశం పార్టీ కుటుంబం.
-నంద్యాల కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:
నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధికంగా 63వేల మంది టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకోవడం జరిగింది. జిల్లాలో అత్యధికంగా 7మంది లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తన వెంట నంద్యాలలో పార్టీకి సేవాలాందించిన ప్రతి ఒక్క నిస్వార్ధ నాయకుడికి కార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నానని వారి రుణం ఈ జన్మకు తీర్చుకోలేనిదని తెలిపారు. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎన్నోసార్లు కష్టానష్టాలు ఎదురైనా వలస నాయకులతో ఇబ్బందులకు గురైన పార్టీని వీడకుండా నిస్వార్థంగా పార్టీకి అంకితమై సేవాలాందించరన్నారు.





రాష్ట్రంలో సభ్యత్వం పొందిన టీడీపీ కార్యకర్తకు 5 లక్షల రూపాయల ప్రమాద భీమా అందిస్తుంది. కార్యకర్త కుటుంబానికి అన్ని విధాలుగా ఆడుకుంటూ వారికీ తోడుగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ఘనత సాధించడంలో కీలకపాత్ర పోషించిన ప్రతి ఒక్క టీడీపీ నాయకుడు కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు.
ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల లో 63 వేల మంది స్వచ్ఛందంగా పార్టీలో చేరడం సంతోషకరమైన విషయమన్నారు. తెలుగుదేశం పార్టీకి సేవాలాందించిన ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తానని ఈ సందర్భంగా హామీనిచ్చారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులను మంత్రివర్యుల చేతులా మీదుగా అందించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు, ఏపీ మార్కెఫెడ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి , కౌన్సిలర్లు ఖండే శ్యామ్ సుందర్ లాల్, జైనబి, నాగార్జున, శ్రీదేవి, పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్ నంద్యాల అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకానికి 4000 కోట్ల రూపాయలు వెంటనే మంజూరు చేయాలి.

## -ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి డిమాండ్

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:**
ఆరోగ్యశ్రీ పథకం వర్తించే సాధారణ ఆసుపత్రులు మరియు కార్పొరేట్ ఆసుపత్రులు ఏడో తేదీ నుండి మాకు రావలసిన 3,500 కోట్ల రూపాయలు మంజూరు చేయకుంటే ఆరోగ్యశ్రీని ఆపివేస్తామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ లో 4000 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకానికి మంజూరు చేస్తూ కేటాయించారు, కానీ ఆసుపత్రులకు యువ నందున వారు ఆపివేస్తామని డాక్టర్లు తెలియజేస్తున్నారు. కనీసము ప్రస్తుతం వెయ్యి కోట్ల రూపాయలైనా ఇస్తే వారి వద్ద పనిచేస్తున్న డాక్టర్లకు సిబ్బందికి జీతాలు చెల్లించగలము లేనియెడల వారు పనిచేయని పరిస్థితి ఉన్నది కావున చెల్లించమని కోరుతున్నారు. ప్రభుత్వం కూడా ఆరోగ్యము ప్రధాన అంశంగా ప్రజాసంక్షేమంగా ఆలోచన చేస్తుందని మీరు ప్రతిసారి ఆరోగ్యము సంక్షేమము సంపద పైన చెప్తున్నారు. కావున మీరు వాటిని అమలు చేయాలని కోరుతున్నాము. అలాగే ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వర్షించే ఆసుపత్రులు అన్నింటిలో అన్ని రకాల జబ్బులకు చూసే విధంగా ఆదేశాలు జారీ చేయాలి కొన్ని ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీ పథకం ఉన్న ఆ జబ్బుకు లేదు ఈ జబ్బుకు లేదు అని డాక్టర్లు చెబుతున్నారు. కావున అటువంటి జరగకుండా అందరికీ ఆరోగ్యం కొరకు ఆస్పత్రికి పోయిన వెంటనే చూసి ఆరోగ్యశ్రీ వెంటనే వచ్చే విధంగా చేసి ముందుగా జబ్బు వచ్చిన వ్యక్తికి చూసే విధంగా ఆ తర్వాత ఆరోగ్యశ్రీ అమలు చేసుకునే విధంగా చేయాలి. కొన్ని కార్పొరేట్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ ఆలస్యం అవుతుంది అంతవరకు పేషెంట్లు ఇబ్బంది వెంటనే డబ్బులు చెల్లించమని పేషెంట్ కు వారి వెంట వచ్చిన వారికి తెలుపుతున్నారు వారు భయాందోళనతో డబ్బులు చెల్లించి చూపించుకుంటున్నారు. అధికార పలుకుబడి ఉన్నవారు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి తెచ్చుకోగలుగుతున్నారు. లేనివారు అప్పులపాలు అవుతున్నారు కావున మీరు వెంటనే ఆరోగ్యశ్రీ కి నిధులు మంజూరు చేస్తూ అన్ని రకాల జబ్బులకు చూడాలి అని తెలియజేస్తూ వెంటనే పేషెంట్ కు ట్రీట్మెంట్ ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్ మస్తాన్వలి కోరారు.



ప్రభుత్వము ప్రతి నియోజకవర్గంలో 300 పలకల ఆసుపత్రి నిర్మించేందుకు ఆదేశాలు క్యాబినెట్ సమావేశంలో తెలియజేశారు. మంచి నిర్ణయం కానీ ఆసుపత్రితో పాటు డాక్టర్లు సిబ్బంది పరికరాలు అన్నింటిని అమలు చేయాలని కోరుతున్నాం అలాగే ప్రస్తుతం ఉన్న వంద పడకల ఆసుపత్రికి అయినా 30 పడకల ఆసుపత్రికైనా అన్ని రకాల మందులు సప్లై చేసి పేద ప్రజల ఆరోగ్యము సంక్షేమం కోసము కృషి చేయాలని కోరుతున్నాను. మరియు అర్బన్ హెల్త్ సెంటర్స్ పీహెచ్సీ సెంటర్లు నంద్యాల మున్సిపాలిటీ ఆసుపత్రి వీటన్నిటిలో డాక్టర్లు నియామకము మందులు సప్లై చేసే విధంగా పర్యవేక్షణ చేసి అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను. ప్రస్తుతము ఆరోగ్యశ్రీ సేవలు తీసుకుంటూ ఆసుపత్రులలో ఉన్న రోగులకు ఆరోగ్య శ్రీ వర్తించకుంటే చూడమని చెప్పడం వల్ల వలన జబ్బు చూపిచ్చుకునే రోగులు బాధపడతారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారు కావున వెంటనే రేపటి నుండి ఆరోగ్య శ్రీ అమలు చేసి ప్రస్తుతం జబ్బున్న రోగులకు అందరికీ చూడాలని కోరుతున్నాను ఆ విధంగా నంద్యాల ఉదయానంద ఆసుపత్రిలో శాంతిరం ఆసుపత్రిలో గుండె జబ్బుల్లో ఉన్న ఆసుపత్రులు అన్నింటిలలో వెంటనే అమలు చేసే విధంగా చూడాలి. రేపు అనుకోకుండా యాక్సిడెంట్ జరిగిన గుండె జబ్బులు వచ్చిన వారు చాలా బాధపడే పరిస్థితి ఉంటుంది డబ్బున్నవారైతే పర్వాలేదు కానీ పేద మధ్యతరగతి ప్రజలు చాలా బాధపడవలసి ఉంటుంది ఆ తర్వాత మీ ప్రభుత్వం బాధపడుతుంది అని తెలియజేస్తున్నాను.

# త్వరలో జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు..

## ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:**
రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరలో నంద్యాల జిల్లాలో జొన్నలు కొనుగోలు కేంద్రాని యేర్పాటు చేస్తున్నట్టు ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి చెప్పారు. నంద్యాల జిల్లాలో జొన్న సాగు చేసిన రైతులు ఏర్కొంటున్న సమస్యలను తులసి రెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ దృష్టికి తీసుకువెళ్ళి చర్చించామని తులసి రెడ్డి చెప్పారు. జిల్లాలో వరి తరువాత రైతులు అత్యధికంగా జొన్న పంటను సాగుచేశారని ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ కు వివరించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇటీవల కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చెయ్యడంతో రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించామని తులసీ రెడ్డి చెప్పారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో నంద్యాల జిల్లాలో కేసి కాలువ కింద సాగుచేస్తున్న వరి, మిరప, మొక్కజొన్న తదితర పంటల రక్షణకు కాలువకు సాగునీటిని విడుదల చేశామని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో రైతులు భారీ ఎత్తున జొన్న పంట సాగు చేశారని తులసి రెడ్డి జేసీకి వివరించారు. ప్రస్తుతం జొన్న పంటకు సరైన ధర లేకపోవటంతో రైతన్నలు ఆందోళనలో ఉన్నారని తులసి రెడ్డి జేసీకి వివరించారు. త్వరలోనే జిల్లాలోని మార్కెట్ యార్డులో జొన్న కొనుగోలు కేంద్రాలు అందుబాటులో రానున్నాయని, అంతవరకు రైతులు తమ పంటను గోదాముల్లో నిల్వ ఉంచుకోవాలని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి రైతులను కోరారు.



# బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి.

**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 05:**
మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిజెపి నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పడకండ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గాజులపల్లె గ్రామంలోని మెట్టయందు బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. మహానంది మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఉదయం 9 గంటలకు తరలివచ్చి, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



# సిపిఐ ఆధ్వర్యంలో నిరసనల కార్యక్రమాలను జయప్రదం చేయండి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమురాజ్యాంగ వ్యవస్థను కాలరాచే విధంగా వక్ఫ్ బోర్డ్ అమౌంట్ బిల్లును ఏకపక్షంగా పార్లమెంటులో ఆమోదించడానికి నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ జిల్లాలోని అన్ని మండలాలలో నిరసన లు తెలపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ అవమానపరిచే విధంగా కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీబిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యవాదులు వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లును వ్యతిరేకిస్తున్నప్పటికీ దొడ్డు దారిన పార్లమెంటులో ఆమోదింప చేసుకోవడం దుర్మార్గమైన చర్యని ఈ చర్యను నిరసిస్తూ ఈనెల 7వ తేదీ జిల్లాలోని అన్ని మండల పట్టణ ప్రాంతాలలో సిపిఐ శ్రేణులు నిరసనలు తెలపాలని కోరారు.



# మున్సిపాలిటీ పై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించండి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:** నంద్యాల మున్సిపాలిటీ పై ఎన్నో అవినీతి అక్రమాల ఆరోపణలు వచ్చిన ఇంతవరకు స్పష్టత ఇవ్వని నంద్యాల మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది. ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కలాం మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీలో రోజురోజుకు పెరిగిపోతున్న అవినీతి అక్రమల ఆరోపణలు గత కొన్ని సంవత్సరాలుగా నంద్యాల మున్సిపాలిటీ కమిషనర్ మరియు మునిసిపల్ సిబ్బందిపై అనేక ఆరోపణలు వస్తున్నప్పటికీ కూడా వాటిపై ఎటువంటి విచారణ చేయడము చేయలేదు నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నంద్యాల మున్సిపల్ అవినీతి అక్రమంగా ఆరోపణలపై కౌన్సిలర్లు కూడా ప్రశ్నించడం లేదు వాటిపై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు ఆరోపణల స్పష్టత కూడా ఇవ్వటం లేదు నంద్యాల మున్సిపాలిటీలో కమిషనర్లు మారుతున్నారు ప్రజా ప్రతినిధులు మారుతున్నారు కానీ అవినీతి ఆరోపణలు మాత్రం తగ్గడం లేదు కమిషనర్ స్థాయి నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు అవినీతి అక్రమలకు పాల్పడుతున్నాయని అనేక సంఘటనలు సాక్షాలుగా ఉన్నాయి అనేక పత్రికలలో కూడా వార్తలు రావడం జరిగింది అయినా కూడా నంద్యాల మున్సిపాలిటీ అవినీతి అక్రమములపై కలెక్టర్, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్ సమగ్ర విచారణ జరిపించడం అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు రోజు రోజుకి నంద్యాల మున్సిపాలిటీలో పెరుగుతున్న అవినీతి అక్రమణాల ఆరోపణలతో నంద్యాల ప్రజల కూడా అధికారులపై ప్రజా ప్రతినిధులపై నమ్మకం కోల్పోతున్నారని వారు తెలియజేశారు. ఈ పత్రికా సమావేశంలో నూరుల్లా, కరీముల్లా , అమీర్ ముల్లా సుల్తాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక
ఆదివారం 6 ఏప్రిల్ 2025

# దళితుల అభ్యున్నతికి

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విశేషకృషి

## వైభవంగా డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

-ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చే దిశగా చర్యలు. -రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.











**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం భారతదేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న విక్టోరియా రీడింగ్ రూమ్ లో ఘనంగా నిర్వహించారు . కార్యక్రమంలో ముందుగా జంక్షన్ కూడలిలో ఉన్న కాస్య విగ్రహాన్ని కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం ఏర్పాటు చేసిన సభలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలలో పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాలలో అభివృద్ధి జగ్జీవన్ రామ్ జయంతి రోజు నుండి మరింత వేగవంతం అవుతాయన్నారు. దేశానికీ ఉప ప్రధానిగా అయన చేసిన సేవలు, అప్పటి చట్టాలు, వివక్ష లేని సమసమాజం ఏర్పాటు చేసిన మహనీయులు బాబుజగ్జీవన్ రామ్ అన్నారు, రక్షణ శాఖకు మంత్రిగా కీలకమైనా నిర్ణయాలు తీసున్నారన్నారని. దేశం కోసం సమాజం కోసం ఏమైనా చేయడానికి తనకి విద్య అవసరం అని గుర్తించిన మహనీయులు జగ్జీవన్ రామ్ అన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనలో అందరూ ముందుకు సాగి పిల్లలకి మంచి విద్యను అందించాలన్నారు. ప్రజలను గుండెల్లో పెట్టుకొని పరిపాలించే నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. స్వేచ్ఛ, స్వతంత్రం తో పరిపాలన అందించాలనే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. డా: బి.ఆర్ అంబేద్కర్ ఒక దళితులకే నాయకులు కాదు మనందరికీ నాయకులు అన్నారు. ప్రధాన కేంద్రంలో మంచి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు సేవలు అందించే దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు.నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఈరోజు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించారు.

జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా అభివృద్ధి కోసం మంత్రుల సూచనల మేరకు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘల నాయకులు మాట్లాడుతూ.. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అర్హులకు అందేవిధంగా కార్యరూపం దాల్చడానికి ప్రధాన కారణం ఎందరో మహానుభావులు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుని ఆదర్శనంగా ముందుకు సాగాలన్నారు. బహుజన మహనీయులు ఏప్రిల్ నెలలో జన్మించారన్నారు. భారత దేశానికీ డా. బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, దళిత , ప్రజా సంఘాల నాయకులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి

## జానకి నిధిస్ అద్భుత ప్రదర్శన.

-చిన్నారికి ఘనంగా సన్మానం



**ఆంధ్ర ప్రగతి రాజమండ్రి ఏప్రిల్ 05:** రాజమండ్రిలో జరిగిన అమరావతి చిత్రకళ వీధిలో నంద్యాల ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి జానకి నిధిస్ అద్భుత ప్రదర్శన చూపాడు..శాంతిరాం విద్యాసంస్థల డైరెక్టర్ రఘురాం మిత్రుడి కుమారుడు కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న స్కూల్ యాజమాన్యం ఈ ప్రదర్శనలో పాల్గొన్న అతిపిన్న వయస్సుడైన నితీష్ ని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, రాజమహేంద్రవరం శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, సృజనాత్మకత మరియు సంస్కృతి చైర్పర్సన్ తేజస్వి చిన్నారి జానకి ని ఘనంగా సన్మానించారు.చిన్న వయసులోనే అద్భుత ప్రదర్శన కనబరిచిన కుమారుడిని తండ్రి జెట్లీ తల్లిదండ్రులు అభినందించారు.

## మహానంది సన్నిధిలో డిపిఓ దంపతులు.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 05:** మహానంది సన్నిధిలో జిల్లా డిపిఓ జమీవుల్లా దంపతులు పూజలు నిర్వహించారు. టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి వారికి స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి అభిషేకం అమ్మవారికి కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతరావు లు డిపిఓ దంపతులను దుష్యాలు వతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తితిదే ఆధ్వర్యంలో నాలుగు కేంద్రాల్లో శ్రీరామ నవమి వేడుకలు.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఏప్రిల్ 05:** తిరుమల తిరుపతి దేవస్థానము నుండి ఆర్థిక సహకారంతో నిర్మాణమయిన ఎస్సీ, ఎస్టీ మత్స్యకారుల ప్రాంతాలలో నిర్మాణమైన శ్రీ రామాలయం మరియు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానాలలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 312 దేవస్థానాలలో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు, ఇందులో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నాలుగు కేంద్రాలలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల నుండి వచ్చిన రక్షాకంకణాలు, గోవింద నామాలు కార్డులు, కుంకుమ ప్రసాదంతోపాటు వడపప్పు, పానకం, భజన, అలంకరణ తదితరాలకోసం 3000-00 రూపాయలు అందించారు. కొలిమిగుండ్ల మండలం, నందిపాడు గ్రామంలోని శ్రీరామాలయం, కొలిమిగుండ్ల మండలం, బెలుం సింగవరం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, ఆళ్లగడ్డ మండలం, బత్తలూరు గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం, కొత్తపల్లి గ్రామం మరియు మండలం, శ్రీభ్రమరాంబ చెంచుగూడెంలోని శ్రీ రామాలయాలలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్రాంత వైద్య అధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు, కొత్తపల్లి శ్రీ రామాలయం కమిటీ అధ్యక్షులు యం.హనుమంత రెడ్డి, ఆయా ఆలయాల అర్చకులు కె.శ్రీనివాసులు, వై. ప్రతాప్, పి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### కుల రహిత సమాజం కోసం

## జగజీవన్ రామ్ కృషి.



**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఏప్రిల్ 05:** స్వాతంత్ర్య సమరయోధుడు బడుగు బలహీన వర్గాల నేత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని సమతా దివస్ యావత్ భారతజాతి జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని ప్రభుత్వ వెనకబడిన తరగతుల సంక్షేమ బాలుర వసతి గృహంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎం సురేష్ మరియు విద్యార్థులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల అర్పించి బాబు జగ్జీవన్ రావ్ కి జై భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అపుస్మా అధ్యక్షులు టి అమిర్ భాష మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ కుల రహిత సమాజం కోసం బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన సంఘసంస్కర్తగా సామాజిక సమానత్వం కోసం పోరాడిన నేతగా స్వాతంత్ర్య సమరయోధుడిగా భావితరాలకు ఆదర్శం బాబు జగ్జీవన్ రామ్ మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ తంతి తపాలా శాఖ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా, కార్మిక ఉపాధి శాఖ మంత్రిగా, రక్షణ మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోయాయి వారు వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో ఆహార ధాన్యాల స్వయం పోషకత్వం సాధించి హరిత విప్లవానికి నాంది పలికారు 1971లో రక్షణ మంత్రిగా బంగ్లా విముక్తి విముక్తి సందర్భంలో పాకిస్తాన్ ఓడించడంలో ప్రజలు మన్ననలు పొందారు కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో కీలకమైన చట్టాలను అమలు పరచడంలో చేసిన కృషి ఎనలేనిది వారి సేవలకు ప్రభుత్వం భారతరత్నగా గౌరవించింది

## వ్యక్తిపై దాడి కేసులో పురోగతి శూన్యం.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 05:** మహానంది మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన రసూల్ , బనగానపల్లె గ్రామానికి చెందిన కరిముల్లా, ఫాతిమాభి అనే వ్యక్తులు గోస్పా డు మండలం జిల్లెల్ల రాంపుల్లయ్య అనే వ్యక్తి పై దాడి చేసి గాయపరిచిన కేసులో పురోగతి శూన్యం అని అఖిలభారత వడ్డెర సంఘం కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు మహానందిలో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. బాధితుడుని శ్రీనగరం సమీపంలోని అరటి పొలాల్లోకి తీసుకువెళ్లి చితకబాది రక్త గాయాలు కావడంతో మరణించాడని వదిలిపెట్టి పోయారని అన్నారు. బాధితుడుని పోలీసులు ఆ సమయంలో చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని పేర్కొన్నారు. తర్వాత ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. కానీ నిందితులను మాత్రం నేటికీ అరెస్టు చేయలేదని మహానంది పోలీసులు నిందితులకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. నిందితులను అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మోమిన్ షబానా ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ మహిళల సంబరాలు.



ఆంధ్ర ప్రగతి ఆత్మకు ఏప్రిల్ 05: నంద్యాల జిల్లా, ఆత్మకూరు పట్టణంలోని స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ మహిళలు పీఎం నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.పార్లమెంటులో వక్ఫ్ బోర్డు బిల్లు జారీ అయిన సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో ముస్లిం మైనార్టీ మహిళలు మోమిన్ షబానాను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మోమిన్ షబానా మాట్లాడుతూ ఈ వక్ఫ్ బోర్డు బిల్లు పాస్ అవడం ద్వారా ముస్లిం మైనార్టీల ఆస్తులు దళారుల చేతుల నుంచి ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయని, ఈ వక్ఫ్ బోర్డు ఆస్తులు ముస్లిం మైనార్టీల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం వినియోగిస్తుందని అన్నారు.

## విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్ పరిశీలన.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 05:** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్ గదులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశీలకులు హైమేశ్వరరావు శనివారం పరిశీలించారని మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్ గదులను పరిశీలించి ఆనందం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ సిబ్బందితో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్ఓ దస్తగిరి రెడ్డి, ఎంఐఎస్ సిఓ శివరామకృష్ణ, డిటిపి దుష్యంత్, సి ఆర్ పీస్ తిమ్మయ్య, నూరుల్లా, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జగజ్జివన్ రామ్ జయంతి వేడుకలు.



ఆంధ్ర ప్రగతి కర్నూలు ఏప్రిల్ 05: డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవ సందర్భంగా, కర్నూలు జిల్లాలోని మొట్టమొదటి విగ్రహం షరీన్ నగర్ నందు, ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల డిసిసి అధ్యక్షులు, లక్ష్మీ నరసింహ , హాజరై కేక్ కటింగ్ చేసి పూలమాలలు వేసి ప్రసంగించడం జరిగింది, డాక్టర్ బాబు జగ్జీవన్ ఆలోచన విధానాలను కాంగ్రెస్ పార్టీ దేశస్థాయిలో, విద్యా వైద్య సామాజిక ఆర్థిక రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసినటువంటి మహోన్నతమైన పార్టీలో జగజీవన్ రామ్ కు ఉప ప్రధాని పదవి ఇవ్వటం ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు పదవి ఇవ్వటం, కేంద్ర మంత్రి పదవులు దక్కడం హర్షిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అండగా ఉంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సంక్షేమం కోసం పోరాడుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రెడ్డి పోగు రాజ్ కుమార్ జాతీయ ఎస్సీ ఎస్టీ ఐక్య సమితి అధ్యక్షులు, సభాధ్యక్షులు వహించారు. కర్నూల్ నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీ ఎస్ రవీంద్ర బాబు మరియు ఏపీ బెటాలియన్ డి.ఎస్.పి మహబూబ్ బాషా గారు, రాయలసీమ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అనంతరత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు బ్రతకన్నా, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రజాక్ వలి, మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్‌పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం.

### డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష. -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ.

**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 05:** ఏప్రిల్ 05 న భారత స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా..డోన్ పట్టణంలో పట్టణ పోలిస్ స్టేషన్ నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష అధ్యక్షతన స్వాతంత్ర్య సమరయోధులు సంఘసంస్కర్త శ్రీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలవేసి ఘణంగా నివాళులు అర్పించారు.వారిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ ఎస్ఐ నరేంద్ర కుమార్, శరత్, ఎ ఎస్ ఐ విజయ భాస్కర్, వెంకటనారాయణ, హెచ్ సి రంగస్వామి ,పి సి సుధాకర్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష, సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి లు మాట్లాడుతూమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను,





సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ లు కోరారు.శ్రీ జగ్జీవన్ రాం ఏప్రిల్ 5, 1908 న బీహారు రాష్ట్రంలో జన్మించాడు. ఈయన స్వాతంత్ర్య సమర యోధుడు మరియు సంఘ సంస్కర్త. బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడు. క్విట్ ఇండియా ఉద్యమంలో జగ్జీవన్‌రామ్ చురుగ్గా పాల్గొన్నారు. బీహార్‌లో గొప్ప ప్రజా ఉద్యమాన్ని నడిపాడు. జగ్జీవన్‌రామ్ ఈ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వ అరాచకాలను, అణచివేతల్ని ఖండిస్తూ దేశ స్వాతంత్ర్య సాధనకోసం అనేక సభా, సమావేశాలు,ర్యాలీలను నిర్వహించాడు. స్వాతంత్ర్యం సిద్దించిన తర్వత భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా మన భారత దేశానికి సేవలందించారు. ఇలాంటి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

## వక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాం : ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి

అమరావతి, ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి: పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు త్వరలోనే చట్టంగా మారుతుందని ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి అన్నారు. అప్రజాస్వామికంగా వక్ఫ్ బిల్లు తెచ్చారని సోనియాగాంధీ అన్నారని... ఆ సమయంలో ఆమె రాజ్యసభలో ఉన్నారో లేదో తెలియదని చెప్పారు. లోక్ సభలో కూడా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ లేరని ఎద్దేవా చేశారు. 3వ తేదీన లోక్ సభలో, 4వ తేదీన రాజ్యసభలో బిల్లు పాస్ అయిందని చెప్పారు. అల్లాహ్ మీద విశ్వాసంతో ధార్మిక కార్యక్రమాలకు భూమిని ఇస్తే అది వక్ఫ్ అవుతుందని అన్నారు. కేవలం వక్ఫ్ బోర్డుకు



సంబంధించి మాత్రమే సవరణలు చేశారని... మతపరమైన అంశంలో చేయలేదని పురందేశ్వరి చెప్పారు. ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో కేంద్ర ప్రభుత్వం తలదూర్చలేదని అన్నారు. రైల్వే, డిఫెన్స్ తర్వాత ఎక్కువ భూమి ఉన్నది వక్ఫ్ బోర్డు దగ్గరేనని చెప్పారు. వక్ఫ్ భూములను సరిగ్గా వినియోగిస్తే మైనార్టీల ఇబ్బందులు దూరమవుతాయని అన్నారు. వక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించారని చెప్పారు.పీఎంఏవై కింద మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు ఇళ్లు కేటాయించిన ఘనత మోదీదని పురందేశ్వరి కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ కులాల యువతీ యువకుల కోసం స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియాలను మోదీ ప్రారంభించారని చెప్పారు. డిక్కీ అనే సంస్థను దళితుల కోసం మోదీ స్టార్ట్ చేశారని తెలిపారు.

## సమరసతకు నిలువెత్తు రూపం బాబు జగ్జీవన్ రామ్.

### -విశ్వ హిందూ పరిషత్.











**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:** ప్రముఖ రాజకీయవేత్త దేశభక్తుడు షెడ్యూల్ కులాల వికాసం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా నంద్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు స్థానిక నగరంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ నాయకులు బాబు లింగేశ్వరరావు మాట్లాడుతూ 1964వ సంవత్సరం విశ్వ హిందూ పరిషత్ ప్రారంభ దినోత్సవానికి బాబు జగ్జీవన్ రామ్ రాలేకపోయానని బాధ పడిన సంఘటనను గుర్తు చేశారు. ఆహ్వానం ఉన్నప్పటికీ అత్యవసర మంత్రి మండలి సమావేశానికి హాజరగుట వలన రాలేకపోయారని, అయినప్పటికీ హిందువుగా పుట్టి హిందువుగా మరణించేంతవరకు మతమార్పిడులను ఎదుర్కొంటూ సామాజిక సమరసతకై అన్ని విధాల పోరాడిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యకర్తలు యుగంధర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,సత్యనారాయణ ,మోహన్ కిరణ్ ,శ్రీకాంత్,నరాల అరుణ,మల్లీశ్వరి, మరియు అరుణ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో నవమి వేడుకలు

కడప,ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి: : శ్రీరామచంద్రుడు సీతా, లక్ష్మణ సమేతంగా వెలసిన క్షేత్రమే కడప జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయం. త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరాముడు ఇక్కడ నడిచినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. కలియుగంలో స్వామివారు శ్రీకోదండరామస్వామిగా తన భక్తులకు అభయమిస్తున్నారు.



శ్రీరామునికి అనుంగు భక్తుడైన ఆంజనేయస్వామి విగ్రహం ఇక్కడ లేకపోవడం విశేషం. దీన్ని బట్టి చూస్తే ఆంజనేయుని రాకకు ముందే ఈ క్షేత్రంలో స్వామివారు విహరించినట్టు తెలుస్తోంది. వానరులలో బ్రహ్మజ్ఞాని జాంబవంతుడు. ఆయన ఎన్నో యుగాలను చూశారు. అనుభవశీలి, మేధావి, శ్రీరామచంద్రుని దర్శనం చేసుకున్న అనంతరం సీతారామ, లక్షణ విగ్రహాలను ప్రతిష్టించారు. కొద్దికాలానికి సంజీవరాయ మందిరంలో ఆంజనేయవిగ్రహాన్ని నెలకొల్పారు. కలియుగంలో ఈ ఆలయాన్ని 16వ శతాబ్దంలో ఒంటెడు, మిట్టడు అనే సోదరులు ఈ దేవాలయాన్ని నిర్మించినట్టు తెలుస్తోంది. వారిపేరుతోనే ఒంటిమిట్టగా ఈ గ్రామం ఖ్యాతిచెందింది. వీరి విగ్రహాలను కూడా ఆలయప్రాంగణంలో ఏర్పాటు చేశారు. చంద్రుని వెలుగుల్లో స్వామివారి బ్రహ్మోత్సవాలను ఇక్కడ నిర్వహించడం ఈ ఆలయ ప్రత్యేకత. దీని వెనుక ఒక పురాణగాథవుంది. క్షీరసాగర మథనం తరువాత మహాలక్ష్మీదేవి అమ్మవారిని నారాయణుడు తన సతీమణిగా స్వీకరించాడు. పగలు జరిగే స్వామివారి వివాహాన్ని తాను చూడలేకపోతున్నానని ఆమె సోదరుడు చంద్రుడు స్వామివారికి విన్నవించగా ఒంటిమిట్టలో వెన్నెల వెలుగుల్లో తన కల్యాణాన్ని వీక్షించవచ్చని వరమిచ్చాడు. దాని ప్రకారమే రాత్రిళ్లు ఇక్కడ స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. రాష్ట్ర విభజన అనంతరం కడప జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నారు. ఆలయ నిర్వహణ బాధ్యతలను కూడా తిరుమల తిరుపతి దేవస్థానం వారికి అప్పగించారు. అలయ నిర్మాణం విజయనగరవాస్తుశైలిలో అద్భుతంగా నిర్మితమైవుంటుంది. మూడు గోపురాలు సుందరంగా వుంటాయి. ఆలయం లోపల స్తంభాలు, గోడలపై సజీవమైన చిత్రకళను వీక్షించవచ్చు. విఘ్నేశ్వరుడు నాట్యభంగిమలో వుండి భక్తులకు ఆశీర్వచనం ఇస్తుంటాడు. 17వ శతాబ్దంలో ఈ ప్రాంతంలో పర్యటించిన ఫ్రెంచ్ యాత్రీకుడు టావెర్నియర్ ఆలయ గోపురం దేశంలోని పొడవైన గోపురాల్లో ఒకటని పేర్కొన్నారు. ఆలయాన్ని అన్నమయ్య సందర్శించి అనేక సంకీర్తనలు రచించారు. ఆంధ్ర మహాభాగవతాన్ని రచించిన పోతనామాత్యులు ఆ గ్రంథాన్ని ఇక్కడే స్వామివారికి అంకితమిచ్చారు. అష్టదిగ్గజ కవుల్లో ఒకరైన రామభద్రకవి ఈ ప్రాంతానికి చెందినవాడేనని తెలుస్తోంది.

## నూతన మైనింగ్ పాలసీతో సమస్యలకు చెక్

### : ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి, ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి: ఆంధ్రప్రదేశ్‌లో నూతన మైనింగ్ పాలసీతో సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా గొల్లపల్లిలో బిల్డింగ్ మెటీరియల్ సెజ్‌లో రవీంద్ర పర్యటించారు. గ్రానైట్ కటింగ్, క్వార్జ్ నుంచి భవన సామాగ్రి తయారీ యూనిట్లను ఆయన స్థానిక ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లాలో 1,500 పైగా మైనింగ్ సంస్థలు ఉన్నాయన్నారు. ఒంగోలు సెజ్‌లో వందకు పైగా ప్లాంట్లు వస్తున్నాయని చెప్పారు. ప్రాసెసింగ్ రంగంలో విస్తారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రం నుంచి వివిధ ఖనిజాల ఎగుమతితో ఆదాయం పెంచుకునేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. మైనింగ్ రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. మైనింగ్ రంగం ద్వారా ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు.

## నంద్యాల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జగజ్జివన్రామ్ కు ఘన నివాళి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:** భారత మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధుడు,స్వర్గీయ శ్రీ బాబు జగజీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా నంద్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిగేట్ దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో శ్రీ జగజీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు



లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ బాబు జగజీవన్ రామ్ అతి చిన్న వయసులోనే 37 ఏండ్లకు కేంద్ర మంత్రి గా పనిచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు ఆయన కార్మిక శాఖ మంత్రి గాను, రైల్వే శాఖ మంత్రి గాను, వ్యవసాయ శాఖలో మంత్రి గాను పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బాబుజీ అణగారిన వర్గాల ప్రజలకు సేవ చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ, బిసి, మైనారిటీ, బలహీన వర్గంల సంక్షేమం కోసం పాటు పడిన గొప్ప నాయకుడని కొనియాడారు. వ్యవసాయ శాఖ మంత్రి గా పనిచేసిన సమయం లో విప్లవాత్మక మైన మార్పులు తీసుకుని వచ్చిన గొప్ప నేత అని కొనియాడారు. ఆయన కుమార్తె శ్రీమతి మీరా కుమార్ ను పార్లమెంట్ స్పీకర్ గా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని కొనియాడారు. అయన ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు దాసరి చింత ల య పీసీసీ డెలిగేట్ మెంబర్ జిల్లా ఉపాధ్యక్షుడు హమ్మద్, ఆనంద్ రావు, శంకర్, శ్రీని వాస్ లు, అబ్రహం, జయరాజు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ సేవలు ఎప్పటికీ అజరామరం : చంద్రబాబునాయుడు

అమరావతి, ఏప్రిల్5 ఆంధ్ర ప్రగతి: సమసమాజ స్థాపన కోసం భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్‌రామ్ ఎంతో కృషిచేశారని, ఆయన సేవలను ఎప్పటికీ మరువలేమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పీ4లో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద ఎంపికైన వారిని సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అందరి ఆలోచనా విధానంలో మార్పు రావాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజంలో అందరికీ అవకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు అన్నారు. మానవ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. పీ4లో భాగంగా 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద.. ఏపీలో 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశామని ప్రకటించారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. దేశంలో రెండోతరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని చెప్పారు. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుపడుతుందన్నారు. ఏపీలో సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించి పేదలకు పంచుతామని అన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తేనే ప్రపంచాన్ని ఏలుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని అన్నారు. దేశంలోనే ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. దీపం-2 కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని సీఎం చంద్రబాబు



ప్రకటించారు. 30 ఏళ్ల క్రితమే మహిళల కోసం డ్రాక్రా సంఘాలు తీసుకొచ్చానని గుర్తుచేశారు. ఆర్థికంగా పైకి ఎదిగిన వారు.. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయపడాలని పిలుపునిచ్చారు. అందరికీ సమాన అవకాశాల కోసమే పీ4 విధానమని స్పష్టంచేశారు. గతంలో పీ3 విధానం వల్ల రోడ్లను బాగుచేసుకున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పోయిందని ఆరోపించారు. తమది మానవతా దృక్పథంతో పనిచేసే ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. జనాభా పెరుగుదల అత్యంత ముఖ్యమని చెప్పారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 6 ఏప్రిల్ 2025



# పంత్‌కు రూ. 12 లక్షల జరిమానా

## దిగ్వేష్ మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత



లఖ్‌నవూ: ముంబైతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్‌కు రూ. 12 లక్షల జరిమానా విధించారు. లఖ్‌నవూ బౌలర్లు నిర్ణీత సమయంలో పూర్తి చేయాల్సిన దానికంటే ఓ ఓవర్ వెనుకబడ్డారు. దీంతో ఆఖరి ఓవర్‌లో రింగ్ వెలుపల ఓ ఫీల్డర్‌ను తగ్గించాల్సి వచ్చింది. ఇదే తొలి తప్పిదం కావడంతో సారథి పంత్‌కు రూ. 12 లక్షలు జరిమానా విధించినట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. కాగా, లఖ్‌నవూ స్పిన్నర్ దిగ్వేష్ రాఠీ రెండోసారి ఐపీఎల్ క్రమశిక్షణ కోడ్‌ను ఉల్లంఘించడంతో అతడి మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించారు. నమన్ ?ధిర్ అవుటైన తర్వాత కూడా అతడు మరోసారి నోట్‌బుక్ సెలబ్రేషన్స్ చేసుకొన్నాడు. ఈ నేపథ్యంలో మ్యాచ్ ఫీజులో సగం కోతతోపాటు రెండు డీమెరిట్ పాయింట్లు అతడి ఖాతాలో చేరాయి.





# హ్యాట్రిక్ విజయాల్లో ఢిల్లీ.. ఓటముల్లో చెన్నై



చెన్నై: ఢిల్లీ క్యాపిటల్స్ జోరు కొనసాగిస్తూ ఈ ఐపీఎల్‌లో హ్యాట్రిక్ విజయం అందుకుంది. మరోవైపు చెన్నై సూపర్‌కింగ్స్ ఓటములలో హ్యాట్రిక్ కొట్టింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో క్యాపిటల్స్ 25 పరుగులతో చెన్నైని ఓడించింది. తొలుత ఢిల్లీ 20 ఓవర్లలో 183/6 స్కోరు చేసింది. కేఎల్ రాహుల్ (51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77) సొగసైన హాఫ్ సెంచరీ చేశాడు. అభిషేక్ పోరెల్ (20 బంతుల్లో 4 ఫోర్లు, సిక్సర్‌తో 33) సత్తా చాటాడు. స్టబ్స్ (24), కెప్టెన్ అక్షర్ పటేల్ (21) ఫర్వాలేదనిపించారు. ఖలీల్ అహ్మద్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో చెన్నై 20 ఓవర్లలో 158/5కే పరిమితమైంది. విజయ్ శంకర్ (54 బంతుల్లో 5 ఫోర్లు, సిక్సర్‌తో 69 నాటౌట్), ధోనీ (26 బంతుల్లో ఓ ఫోర్, ఓ సిక్సర్‌తో 30 నాటౌట్) మాత్రమే రాణించారు. విప్రాజ్ 2 వికెట్లు తీశాడు. కేఎల్ రాహుల్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.మారని సీఎసకే బ్యాటింగ్: మరోసారి చెన్నై బ్యాటర్లు విఫలమయ్యారు. ఓపెనర్ రచిన్ (3)తోపాటు జట్టులోకి వచ్చిన కాన్వే (13), కెప్టెన్ రుతురాజ్ (5) విఫలం కావడంతో పవర్ ప్లేలో 46/3తో నిలిచిన సీఎస్‌కే ఆపై ఏ దశలోనూ పోటీలోకి రాలేకపోయింది. శివమ్ దూబే (18), జడేజా (2) నిరాశపరిచారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందొచ్చిన ధోనీ, విజయ్ శంకర్ ఆరో వికెట్‌కు అభేద్యంగా 84 పరుగులు చేయడం ఓటమిలో చెన్నై జట్టుకు ఒకింత ఊరట.

కేఎల్ క్లాస్ ఇన్నింగ్స్: టాస్ గెలిచిన ఢిల్లీ తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా..కేఎల్ రాహుల్ క్లాస్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. రెండు అర్ధ శతక భాగస్వామ్యాలతో జట్టు ఇన్నింగ్స్‌కు వెన్నుముకలా నిలిచాడు. అభిషేక్ పోరెల్‌తో కలిసి రెండో వికెట్‌కు 54 పరుగులు, సమీర్ రిజ్వీ (20)తో కలిసి నాలుగో వికెట్‌కు 56 రన్స్ జోడించాడు.

# పంజాబ్‌కు ఝలక్



### రాజస్థాన్ ఘన విజయం
### జైస్వాల్ హాఫ్ సెంచరీ
### కట్టడి చేసిన బౌలర్లు



చండీగఢ్: ఐపీఎల్‌లో జోరు మీదున్న పంజాబ్ కింగ్స్‌కు గట్టి షాక్ తగిలింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (45 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్లతో 67) సీజన్‌లో తొలిసారి మెరవగా.. పేసర్ ఆర్చర్ (3/25) పదునైన బౌలింగ్‌తో దెబ్బతీశాడు. ఫలితంగా శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 50 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో రాజస్థాన్‌కిది రెండో గెలుపు కాగా.. పంజాబ్‌కు మూడు మ్యాచ్‌ల్లో తొలి ఓటమి. ముందు గా రాజస్థాన్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 205 పరుగులు చేసింది. రియాన్ పరాగ్ (25 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 43 నాటౌట్), సంజూ శాంసన్ (26 బంతుల్లో 6 ఫోర్లతో 38) రాణించారు. ఫెర్గూసన్ 2 వికెట్లు తీశాడు. ఛేదనలో పంజాబ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 155 రన్స్ చేసి ఓడింది. నేహల్ వధేరా (41 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 62), మ్యాక్స్‌వెల్ (21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 30) ఆకట్టుకున్నారు. సందీప్, తీక్షణలకు రెండేసి వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ ద మ్యాచ్'గా ఆర్చర్ నిలిచాడు.

తొలి ఓవర్‌లోనే షాక్: భారీ ఛేదనలో పంజాబ్ బ్యాటర్ నేహల్ వధేరా మాత్రమే పోరాడాడు. మ్యాక్స్‌వెల్ కాస్త సహకరించినా మిగతా వారంతా తీవ్రంగా నిరాశపరిచారు. పేసర్ ఆర్చర్ బుల్లెట్‌లాంటి బంతులతో తొలి ఓవర్‌లోనే ఓపెనర్ ప్రియాన్ష్ (0), కెప్టెన్ శ్రేయాస్ (10)లను బౌల్డ్ చేశాడు. కాసేపటికే స్టొయినిస్ (1)ను సందీప్ రిటర్న్ క్యాచ్‌తో అవుట్ చేయడంతో పంజాబ్ 26/3 స్కోరుతో కష్టాల్లో పడింది. అటు బంతికో పరుగు చొప్పున సాధించిన మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ (17) ఏడో ఓవర్‌లో వెనుదిరగగా.. నేహల్, మ్యాక్స్‌వెల్ జోడీ ఆదుకునే ప్రయత్నం చేసింది. అయితే మధ్య ఓవర్లలో రాయల్స్ బౌలర్లు కట్టడి చేశారు. పదో ఓవర్‌లో మ్యాక్స్‌వెల్ 6,4, నేహల్ 6తో 19 రన్స్ వచ్చాయి. ఈ జోడీ అడపాదడపా బౌండరీలు సాధించడంతో పంజాబ్ విజయంపై ఆశలు పెట్టుకుంది. 33 బంతుల్లో ఓ సిక్సర్‌తో నేహల్ హాఫ్ సెంచరీ కూడా పూర్తి చేశాడు. కానీ వరుస ఓవర్లలో మ్యాక్స్‌వెల్‌ను తీక్షణ.. నేహల్‌ను హసరంగ అవుట్ చేశారు. వీరి మధ్య ఐదో వికెట్‌కు 88 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. అప్పటికి చివరి 4 ఓవర్లలో 70 రన్స్ కావాల్సి ఉండడంతో పంజాబ్‌కు పరాజయం తప్పలేదు.జైస్వాల్ అదుర్స్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ ఇన్నింగ్స్‌లో టాపార్డర్ అదరగొట్టింది. అలాగే రియాన్ పరాగ్ డెత్ ఓవర్లలో వేగం కనబర్చడంతో జట్టు స్కోరు 200 దాటింది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైన ఓపెనర్ యశస్వీ జైస్వాల్ ఈసారి స్థాయికి తగ్గట్టుగా ఆడాడు. మరో ఓపెనర్ శాంసన్ సైతం రాణించడంతో ఆరంభంలో పంజాబ్ బౌలర్లు ఇబ్బందిపడ్డారు. నాలుగో ఓవర్‌లో జైస్వాల్ రెండు సిక్సర్లతో 19 రన్స్ సమకూరాయి. అలాగే ఈ సీజన్‌లో వికెట్ కోల్పోకుండా రాజస్థాన్ పవర్‌ప్లేలో 53 పరుగులతో నిలిచింది. చక్కగా కుదురుకున్న శాంసన్‌ను 11వ ఓవర్‌లో ఫెర్గూసన్ అవుట్ చేయగా తొలి వికెట్‌కు 89 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక చాహల్ ఓవర్‌లో జైస్వాల్ 4,6తో 40 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేశాడు.

ఆ తర్వాత 13వ ఓవర్‌లో జైస్వాల్ 6,4, పరాగ్ 4తో 17 రన్స్ వచ్చాయి. కానీ వరుస ఓవర్లలో రాజస్థాన్.. జైస్వాల్, నితీశ్ రాణా (12) వికెట్లను కోల్పోయింది. ఇక చివరి ఐదు ఓవర్లలో వేగం పెంచిన పరాగ్‌కు హెట్‌మయెర్ (20) జత కలిశాడు. అర్ష్‌దీప్ ఓవర్‌లో రెండు వరుస ఫోర్లు సాధించిన పరాగ్.. జాన్సెన్ ఓవర్‌లో రెండు వరుస సిక్సర్లతో చెలరేగాడు. అయితే అదే ఓవర్‌లో అతడిచ్చిన క్యాచ్‌ను జాన్సెన్ అందుకోలేకపోయాడు. 19వ ఓవర్‌లో హెట్‌మయెర్ అవుటైనా.. చివరి ఓవర్‌లో పరాగ్ 6. జురెల్ (13 నాటౌట్) 6,4 కారణంగా 19 రన్స్ రావడంతో రాజస్థాన్ భారీ స్కోరందుకుంది.



# ఫైనల్లో జమ్వాల్

## బాక్సింగ్ వరల్డ్ కప్

న్యూఢిల్లీ: బ్రెజిల్‌లో జరుగుతున్న బాక్సింగ్ వరల్డ్‌కప్‌లో భారత యువ బాక్సర్ అభినాష్ జమ్వాల్ ఫైనల్‌కు చేరుకొని కనీసం రజతం ఖాయం చేశాడు. పురుషుల 65 కిలోల సెమీసలో జమ్వాల్ 5-0తో గియాన్‌లుగి మలంగ (ఇటలీ)ను మట్టికరిపించాడు. ఫైనల్లో యూరీ రీస్ (బ్రెజిల్)తో అభినాష్ తలపడనున్నాడు. కాగా, 55 కిలోల సెమీసలో మనీష్ రాథోడ్ 0-5తో నూర్‌సుల్తాన్ అంటెన్‌బెక్ (కజకిస్థాన్) చేతిలో ఓడాడు.

# కౌర్‌కు స్వర్ణం.. ఇషాకు రజతం

## షూటింగ్ ప్రపంచ కప్





బ్యూనస్ ఎయిర్స్ (అర్జెంటీనా): భారత యువ షూటర్ స్విఫ్ట్ కౌర్, తెలంగాణ స్టార్ ఇషా సింగ్ ఐఎసఎసఎఫ్ వరల్డ్‌కప్‌లో పతకాలతో సత్తా చాటారు. మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో స్విఫ్ట్ కౌర్ స్వర్ణ పతకం కొల్లగొట్టింది. ఫైనల్లో కౌర్ ఫస్ట్ నీలింగ్ పొజిషన్‌లో అనిటా మ్యాన్‌గోల్డ్ (జర్మనీ) కంటే 7.2 పాయింట్లు వెనుకంజలో నిలిచినా.. ఆఖర్లో అదిరే ప్రదర్శన చేసింది. కౌర్ మొత్తం 458.6 పాయింట్లతో టాప్‌లో నిలిచింది. మ్యాన్‌గోల్డ్ రజతం, అరీనా అల్టుకొవా (కజకిస్థాన్) కాంస్యం దక్కించుకొన్నారు. ఇక, మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో ఇషా రజతం సాధించింది. ఫైనల్స్‌లో ఇషా 35 పాయింట్లతో రెండోస్థానంలో నిలవగా.. చైనా షూటర్లు యూజీ సన్ (38), సిజువాన్ ఫెంగ్ (30) వరుసగా స్వర్ణ, కాంస్య పతకాలను అందుకున్నారు.

# వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తున్న ఫొటోలు షేర్ చేసిననేషనల్ క్రష్



అందాల ముద్దుగుమ్మ రష్మిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. గీతా గోవిందం సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకొని, వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. దీంతో ఈ అమ్మడుకు విపరీతంగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిపోయింది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్ మారిపోయింది. కానీ రీసెంట్?గా విడుదలైన సికిందర్ మూవీ ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మ కెరీర్?కు కాస్త బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఇక కాస్త ఫ్రీ టైమ్ దొరకడంతో ఈ ముద్దుగుమ్మ వెకేషన్ కు వెళ్లి ఏంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ఇక నేడు ఈ బ్యూటీ పుట్టిన రోజు కావడంతో పలువురు సెలబ్రిటీలు ఈ ముద్దుగుమ్మకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.



# ఎన్టీఆర్ అంటే నాకు ఎంతో ఇష్టం : హృతిక్‌రోషన్

యంగ్ రెబల్ స్టార్ ఎన్టీఆర్ ఇటీవలే దేవర సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళు రాబట్టింది. ఇందులో తారక్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా తర్వాత తారక్ ప్రస్తుతం వార్ 2 చిత్రంలో నటిస్తున్నారు. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ తోపాటు బీటౌన్ హీరో హృతిక్ రోషన్ సైతం ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో తారక్ రా ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ఈ మూవీ అప్డేట్స్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ గురించి బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న హృతిక్ రోషన్ వార్ 2 సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ మూవీ ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతుందని మరోసారి స్పష్టం చేశారు. అలాగే తారక్ గురించి మాట్లాడుతూ.. "నాకు ఇష్టమైన సహనటుడు ఎన్టీఆర్. అతడు గొప్ప నటుడు. మంచి టీమ్ మేట్. మా సినిమా అద్భుతంగా వచ్చింది. ఒకపాట మినహా వార్ 2 సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఆగస్ట్ 14న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ మూవీ కోసం ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్న" అని అన్నారు. దీంతో అక్కడున్నవారంత ఫుల్ ఖుషీ అయ్యారు. గతంలో స్పై థ్రిల్లర్ యాక్షన్ డ్రామాగా వచ్చిన వార్ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. ఇందులో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా నటించారు. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు. అదే వార్ 2. ఇందులో హృతిక్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.





# చెన్నై బ్యూటీ నాట్ ఇంట్రెస్టెడ్..!

రెండు దశాబ్దాల కెరీర్ లో తన సినిమాలతో అదరగొట్టిన చెన్నై చిన్నది త్రిష ఇప్పటికీ తన మార్క్ నటనతో ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా కోలీవుడ్ లో త్రిష ఇప్పటికీ స్టార్ మేనియా కొనసాగిస్తుంది. మధ్యలో కెరీర్ కాస్త డ్రాప్ అయినా కూడా మళ్లీ ఊపందుకుంది. ఐతే త్రిషకు తెలుగులో కూడా క్రేజీ ఫ్యాన్స్ ఉన్నారు. ఇక్కడ కూడా స్టార్స్ తో అమ్మడు నటించింది. దాదాపు టాలీవుడ్ స్టార్ హీరోలందరితో జత కట్టిన త్రిష కొన్నాళ్ల పాటు తెలుగు సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం అమ్మడు మళ్లీ మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న విశ్వంభర సినిమాతో వస్తుంది. ఈ సినిమాలో త్రిష లుక్స్ ఇంకా ఆమె పాత్ర ఇంప్రెస్ చేస్తుందని తెలుస్తుంది. ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ త్రిష తెలుగులో చేస్తున్న సినిమా కాబట్టి విశ్వంభర మీద మంచి బజ్ ఏర్పడింది. ఐతే తెలుగులో చాలా కాలం తర్వాత సినిమా చేస్తున్న త్రిషకు ఇక్కడ వరుస ఆఫర్లు వస్తున్నాయట. త్రిషకు ఈమధ్యనే ఒక స్టార్ హీరో సినిమా ఆఫర్ వచ్చిందట. ఐతే ఆ ఆఫర్ ని మాత్రం త్రిష కాదనేసిందని తెలుస్తుంది. కారణాలు ఏంటన్నది తెలియదు కానీ త్రిష ఆ బిగ్ ఆఫర్ ని రిజెక్ట్ చేసిందట. ఐతే డేట్స్ క్లాష్ వల్లే త్రిష తెలుగు సినిమా ఆఫర్ కాదన్నది అని అంటున్నా దానికి రీజన్స్ వేరే ఉన్నాయని అంటున్నారు. తమిళ్ లో ఇప్పటికీ తన స్టార్ మేనియా కొనసాగిస్తున్న త్రిష తెలుగు నుంచి తక్కువ అవకాశాలే వస్తున్నాయి. విశ్వంభర పూర్తి కాగానే త్రిషకు ఇక్కడ నుంచి కూడా క్రేజీ ఆఫర్స్ వచ్చేలా ఉన్నాయి. ఐతే ఇదివరకులా టాలీవుడ్ సినిమాల మీద త్రిష అంత ఆసక్తి చూపించట్లేదని టాక్. కమర్షియల్ సినిమాలు కాకుండా తన సీనియారిటీకి తగినట్టుగా కాస్త కథా బలం ఉన్న సినిమాలు ఇంకా కుదిరితే ఫీమేల్ సెంట్రిక్ సినిమాలు చేయాలని చూస్తుంది త్రిష. అందుకే టాలీవుడ్ నుంచి వస్తున్న సినిమా అవకాశాలను కాదంటుందని తెలుస్తుంది. త్రిషని వరుస తెలుగు సినిమాల్లో చూడాలని ఇక్కడ ఫ్యాన్స్ ఆశిస్తున్నా అమ్మడు మాత్రం నో ఛాన్స్ అనేస్తుంది. మరి విశ్వంభర తర్వాత త్రిషని మెప్పించే కథ ఏది అవుతుంది అన్నది చూడాలి.

# సింహానికి పాస్‌పోర్టు ఇచ్చిన రాజమౌళి



గత కొన్నిరోజులుగా షూటింగ్‌తో బిజీగా ఉన్న సూపర్ స్టార్ మహేశ్ బాబు తాజాగా ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌కి వెళ్లాడు. రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని తిరిగిఇవ్వడంతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చాడు ప్రిన్స్. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ చిత్రంలో ప్రియంకా చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని లాక్కొని ఎటు వెళ్లకుండా చేసినట్లు ఒక వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ వీడియో కూడా అప్పుడు పాపులర్‌గా మారింది. అయితే ఆ వీడియోకు తాజాగా కౌంటర్ ఇచ్చాడు మహేశ్ బాబు. నా పాస్‌పోర్ట్ నాకు వచ్చినట్లు ఒక వీడియోను విడుదల చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# సీఎం రేవంత్ రెడ్డికి బాలీవుడ్ నటుడు జాన్ అబ్రహం రిక్వెస్ట్



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) సమీపంలోని కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిలో చెట్ల నరికివేతకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలపై బాలీవుడ్ నటుడు జాన్ అబ్రహం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఆ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను నిలిపివేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. హైదరాబాద్‌కు ఆక్సిజన్ అందిస్తున్న 400 ఎకరాల అడవిలో ఎన్నో వణ్యప్రాణులు ఉన్నాయని, వేలాది చెట్లను కొట్టి వాటికి గూడు లేకుండా చేయొద్దని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా జాన్ అబ్రహం అభ్యర్థించారు. "గౌరవనీయులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, నగరానికి ఆక్సిజన్ ఆకుపచ్చని అటవీ, దశాబ్దాలుగా అనేక రకాల రక్షిత వన్యప్రాణులకు నివాసంగా పనిచేస్తున్న కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల చెట్లు/అడవులను నరికివేసే ప్రణాళికను రద్దు చేయాలని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. చెట్లను నరికివేయడం వల్ల వన్యప్రాణులకు ఇల్లు లేకుండా పోతుంది. మనిషి-వన్యప్రాణుల సంఘర్షణ తీవ్రమవుతుంది. దయచేసి దీన్ని ఆపండి" అని నటుడు ఎక్స్‌లో చేతులు జోడించి ఎమోజితో పోస్ట్ చేశారు. ఇక ఇప్పటికే ఈ వివాదంపై పలువురు టాలీవుడ్ నటీనటులు కూడా స్పందించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తుది ఆదేశాలు జారీ చేసే వరకు ఈ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టకూడదని స్పష్టం చేసింది. ఒక్క రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం ఏమిటని న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది.

# ఫోర్బ్స్ 2025 బిలియనీర్ల జాబితాలో ఏకైక సినీదిగ్గజం

ఫోర్బ్స్ 2025 బిలియనీర్ల జాబితాలో బాలీవుడ్ నిర్మాత, మీడియా దిగ్గజం రోనీ స్క్రూవాలా ఫోర్బ్స్ 2025 బిలియనీర్స్ జాబితాలో చోటు సంపాదించారు. బాలీవుడ్ నుంచి ఈ ఘనత సాధించిన మొదటి ప్రముఖుడు ఆయన. 1.5 బిలియన్ల డాలర్ల నికర ఆస్తులతో రోనీ స్క్రూవాలా... భారతీయ వినోద పరిశ్రమ నుంచి బిలియనీర్ క్లబ్ లో చేరిన ఏకైక సినీనిర్మాతగా, వ్యవస్థాపకుడిగా చరిత్ర సృష్టించారు. ముగ్గురు దిగ్గజాలైన ఖాన్‌ల త్రయం నికర ఆస్తులన్నిటినీ రోనీ అధిగమించాడు. షారుఖ్ ఖాన్ నికర ఆస్తి 770 మిలియన్ డాలర్లు, సల్మాన్ ఖాన్ నికర ఆస్తి 390 మిలియన్ డాలర్లు.. ఆమిర్ ఖాన్ నికర ఆస్తి 220 మిలియన్ డాలర్లు కలుపుకున్నా..ఈ మొత్తం సంపద 1.38 బిలియన్ డాలర్లు మాత్రమే. అంతకుమించి రోనీ స్క్రూవాలా కూడగట్టారు. సినిమాలు, ఎంటర్ టైన్ మెంట్ సహా విభిన్న వ్యవస్థాపక రంగంలో రాణిస్తే ఎలాంటి ఫలితం సాధించగలరో రోనీ ఎదుగుదల చెబుతోంది. ఒక రకంగా వినోద రంగంలో భారీ ఎదుగుదలకు ఆస్కారం ఉందనే అంశాన్ని ఇది గుర్తు చేస్తోంది. ఇప్పటికే బాలీవుడ్ టాలీవుడ్ కోలీవుడ్ లో వందల కోట్ల ఆస్తులు ఉన్న స్థితిమంతులు ఉన్నారు. వీరంతా వ్యవస్థాపక- వినోద రంగాల్లో ఎదిగేందుకు ప్రయత్నిస్తున్నందున మునుముందు ఇండియాలో బిలియనీర్లు ఇంకా పెరిగే అవకాశం ఉంది.

